

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

## విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ :

మేడ్చల్-మల్కాజ్‌గిరి | మంగళవారం | 26.08.2025 | సంపుటి : 2 | సంచిక :204 | పేజీలు : 8 | వెల : 2/-
MEDCHAL-MALKAJGIRI | Thuesday | 26.08.2025 | volume : 2 | Issue : 204 | Pages : 8 | Cost : 2/-




ఉస్మానియాను ఆక్స్‌ఫర్డ్‌లా
# అభివృద్ధి చేస్తా
## త్వరలో 40వేల ఉద్యోగాలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం.. ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచే ఉద్భవించినవారే
- ఓయూకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం లేదు
- నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజినీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, ఆగస్టు 25 :** తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతో పాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు, తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం, డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్స్‌కు శంకుస్థాపన చేశారు.

మిగతా 2 లో

ప్రధాని జైలుకెళ్లినా..
# రాజీనామా చేయాల్సిందే
జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా?

నైతికత గురించి నాకు చెప్పొద్దు..



- రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి
- 'రాజ్యాంగ సవరణ'పై విపక్షాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కౌంటర్

"ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. ఆయనకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రధాని జైలుకెళ్తే ఆయనైనా రాజీనామా చేయాల్సిందే. ఎన్నికైన ప్రభుత్వం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా?" అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు.

06



02

## అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు
మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు



02

## జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు
2వేల గజాల భూమి విలువ వందలకోట్లు : హైడ్రా

# ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు
- అమెరికా సుంకాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరోక్ష వ్యాఖ్య
- గుజరాత్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకుశ్రీకారం

**అహ్మదాబాద్, ఆగస్ట్ 25 :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి పరోక్షంగా స్పందించారు. 'ఎంత ఒత్తిడి వచ్చినా.. రైతులకు హాని జరగనివ్వం' అని చెప్పారు. సోమవారం అహ్మదాబాద్ లో రూ.5,400 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు-చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంత ఒత్తిడి వచ్చినా.. తమ ప్రభుత్వం తట్టు-కునే బలాన్ని పెంచుకుంటూనే ఉంటు-ందని అన్నారు. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశు పోషకులకు ఎటు-వంటి హాని జరగనివ్వదని అన్నారు. నేడు ప్రపంచంలో, ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రయోజనాల ఆధారంగా రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ అహ్మదాబాద్ గడ్డ మీద నుంచి చెబుతున్నా.. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులు.. అందరికీ, నేను మీకు పదే పదే హామీ ఇస్తున్నా. మీ ప్రయోజనాలు మోడీకి అత్యంత ముఖ్యమైనవి. ఎంత ఒత్తిడి వచ్చినా, తట్టు-కునే శక్తిని మనం పెంచుకుంటూనే ఉంటాం అని చెప్పారు. కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలంటూ డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై భారీ సుంకాలు విధించాడు. రెండు సార్లు 25 శాతం చొప్పున మొత్తం 50 శాతం అదనపు సుంకాలను విధించాడు.





## కోదండరామ్‌పై మొసలి కన్నీరు
దమ్ముంటే కోదండను సీఎంను చేయాలి
- ఉస్మానియాకు వేయికోట్లు ప్రకటించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్

03



మోసం చేయడంలో
# ఇద్దరూ ఇద్దదే
- ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ, రేవంత్
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సీఎం
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విమర్శలు

03

దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని, ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.



03

## దర్యాప్తుకు సహకరించండి
ప్రభాకర్‌రావుకు సుప్రీం ఆదేశం

తెలంగాణలోనే కాదు..
## దేశమంతా యూరియా కొరత
- కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు
- రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల

తెలంగాణలోనే కాదు.. దేశమంతా యూరియా కొరత ఉందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరి యా కొరత పట్ల రైతులు ఆందోళనలు చేయడం, చెప్పులు క్యూలైన్‌లో పెట్టడంపై విపక్షాలు ప్రభు త్వాన్ని విమర్శిస్తున్న నేపథ్యంలో మంత్రి స్పంది స్తూ రైతాంగానికి బహిరంగ లేఖ రాశారు.



02



02

## బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం
రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం
టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు

ఉద్యోగాల పేరుతో
# కాంగ్రెస్ మోసం
- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్టు
- సీఎం ఓయూ పర్యటనపై హరీష్ రావు ఆగ్రహం

ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.



03

కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు.




# ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు
తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు
శిక్షపడ్డవారిలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు

02



## సీఎంకు ఖైరతాబాద్, బాలాపూర్

# ఉత్సవ కమిటీల ఆహ్వానం

**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కలిశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి–2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్‌హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనే కాదు.. దేశమంతా యూరియా కొరత

- కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు
- రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** తెలంగాణలోనే కాదు.. దేశమంతా యూరియా కొరత ఉందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా కొరత పట్ల రైతులు ఆందోళనలు చేయడం, చెప్పులు క్యూలైన్‌లో పెట్టడంపై విపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న నేపథ్యంలో మంత్రి స్పందిస్తూ రైతాంగానికి బహిరంగ లేఖ రాశారు. యూరియా కొరతకు కారణాలేంటో లేఖలో వివరించారు. "రాష్ట్రంలో యూరియా కొరతకు రెండు ప్రధాన కారణాలున్నాయి. మొదటిది రాష్ట్రానికి దిగుమతి ద్వారా కేటాయించిన యూరియా ప్రపంచవ్యాప్తంగా జియో పాలిటిక్స్ నేపథ్యంలో ఎర్ర సముద్రంలో నౌకాయానం నిలిచిపోయింది. ఆగస్టు వరకు రాష్ట్రానికి దిగుమతి ద్వారా 3.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. కానీ, నౌకాయానం నిలిచిపోవడంతో సమయానికి రాలేదు. రెండో కారణం.. దేశీయంగా యూరియా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గస్థాయిలో లేకపోవడం. రామగుండం ఫ్యాక్టరీ నుంచి 1,69,325 మెట్రిక్ టన్నులు కేటాయించారు. కానీ, ఆ ఫ్యాక్టరీ 1,06,853 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసింది. 62,473 మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడింది. రామగుండం నుంచి అత్యధిక కేటాయింపులు జరపాలని కేంద్రాన్ని కోరినా ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తిలో కేవలం 40 శాతమే రాష్ట్రానికి కేటాయించింది. అయితే, మే నుంచి ఈనెల వరకు 78 రోజులు ఆ ఫ్యాక్టరీలో ఉత్పత్తి జరగలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి రాలేదు. యూరియా దిగుమతి లేదు.. దేశీయంగా సరఫరా లేదు.. దీంతో కొరత ఏర్పడింది. రైతులకు వాస్తవాలు తెలియాలనే ఈ లేఖ రాస్తున్నా"అని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.



# బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

## రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు

**కరీంనగర్, ఆగస్ట్ 25 :** రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ–పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్‌పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు. దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు– తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ– ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు– ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

# ఉస్మానియాను ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేస్తా

(మొదటిపేజీ తరువాయి)



దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పుట్టినిల్లు ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాకుండా, సైద్ధాంతిక అంశాలకు వేదిక కావాలని ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జయపాల్ రెడ్డి – వీరంతా ఈ యూనివర్సిటీ విద్యార్థులే. తెలంగాణ నలుమూలలలో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే అని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి ఉస్మానియా యూనివర్సిటీదే. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారని అన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదేనని పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేయాలన్న కుట్ర జరిగింది. పూర్వ వైభవాన్ని తీసుకురావాలన్న ఆలోచనతో అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని అన్నారు. చదువుకున్న, చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నామని చెప్పారు. దేశానికి యువ నాయకత్వం అవసరం. దేశ జనాభాలో 60 శాతం మంది 35 ఏళ్ల లోపు వారేనని పేర్కొన్నారు. ఇది మన దేశానికి సంపద అని అన్నారు. "21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందించగలిగితే, అదే వయసులో శాసనసభకు ఎందుకు రాకూడదు?" అని ప్రశ్నించారు. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు ఆవేదన కలిగిస్తున్నాయని అన్నారు. యువతను గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలు పట్టిపీడిస్తున్నాయని, ఆ వ్యసనాల నుంచి బయటపడేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### మీ తలరాతలు మార్చేది చదువే...

చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణించవచ్చు. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు. మీకు నేను ఇవ్వగలిగేది విద్య మాత్రమే. మీ తలరాతలు మార్చేది చదువే. అదే మిమ్మల్ని ధనవంతులను, గుణవంతులను చేస్తుంది," అని అన్నారు. పేదరికం మాకు కొత్త కాదు. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్లం. పేదరికాన్ని పారద్రోలడం మాకెవరికంటే ఎక్కువ తెలుసు," అని వ్యాఖ్యానించారు. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజినియర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు.

### ఓయూని స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం

ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం. ఇది చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి. ఉస్మానియా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు," అన్నారు. "యూనివర్సిటీ అభివృద్ధికి ఏం కావాలో అడగండి. అంచనాలు తయారుచేసి ఇవ్వండి. మళ్లీ యూనివర్సిటీకి వస్తాను. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తాను. పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీలో ఒక్క పోలీస్ కనిపించకూడదు. నిరసన తెలిపేవారికి అవకాశం ఇవ్వండి. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాను," అన్నారు. "కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంది. వాళ్ల కొడుకులకు ఏదైనా చేయాలని అనుకుంటే అది సాధ్యం కాకపోవడం వల్ల బాధపడుతున్నారు. వారి ఉచ్చులో పడకండి. సమస్య ఉంటే మాకు చెప్పండి. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు," అని చెప్పారు.

### కోదండరామ్ సార్‌పై కుట్ర

కోదండరామ్ సార్‌పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తీసేశారు. ఇదే పైశాచిక ఆనందమా? మళ్లీ కోదండరాం సార్‌కు ఎమ్మెల్సీ ఇస్తాం అని ప్రకటించారు. అపోహలకు లోనవకండి. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మకండి. వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం జరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేశారు. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు. కానీ మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలాంటివారు. మీరు చదువుకోడానికి ఏం కావాలో అడగండి. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- ఓయూ పర్యటనలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ–నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

## మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు




**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించ వచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు–చేసుకున్నట్లు– పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ క్రమంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవారి కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

## 2వేల గజాల భూమి విలువ వందకోట్లు : హైడ్రా

**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** హైడ్రా మరో ఆక్రమణను తొలగించింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలోని ప్రధాన రహదారికి ఆనుకుని, ఆక్రమణలకు గురైన 2,000 చ.గ.ల భూమిని కాపాడినట్టు– హైడ్రా అధికారులు వెల్లడించారు. మార్కెట్‌లో ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లుగా ఉంటుందని హైడ్రా పేర్కొన్నది. గత రెండు దశాబ్ధాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీహిల్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిందని హైడ్రా తెలిపింది. పిల్లా సత్యనారాయణ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించి, ఫేక్ ఇంటి నెంబర్ క్రియేట్‌చేసి అందులో నర్సరీ నడుతున్నాడనీ, ఆయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్టు అధికారులు వివరించారు.

# ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు

- తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు
- శిక్షపడ్డవారిలో నిజామబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు




**నిజామాబాద్, ఆగస్ట్ 25 :** బహ్రెయిన్‌లో కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు. ఆహార భద్రతా ప్రమాణాలను గల్ఫ్ దేశాలన్నీ ఖచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాయి. అయినా కొందరు వ్యాపారస్థులు అక్రమాలకు పాల్పడుతుంటారు. ఆ అక్రమాలు వెలుగులోకి వచ్చినపుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. అరబ్బు దేశానికి పని చేయడానికి వచ్చిన ఓ పంజాబ్ యువకుడు తను పని చేస్తున్న సంస్థలోని లొసుగులపై ఫిర్యాదు చేశాడు. దాంతో తెలుగువారితో సహా మరో 19 మంది జైలు పాలయ్యారు. బహ్రెయిన్ లోని ఒక ప్రముఖ ఆహార సామాగ్రి సరఫరా సంస్థలో పని చేస్తున్న తెలుగు వారితో సహా మొత్తం 19 మంది భారతీయులు ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై రెండేళ్ల జైలు శిక్షను అనుభవించనున్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల జిల్లాలకు చెందిన ఒక్కొకరు చొప్పున మొత్తం అయిదుగురు తెలంగాణ ప్రవాసీయులకు బహ్రెయిన్ హైకోర్టు రెండేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఒక యువకుడు కొద్ది కాలం క్రితం బహ్రెయిన్ లోని సదరు ఆహార సంస్థలో కార్మికుడిగా పని చేయడానికి వచ్చాడు. అయితే తాను ఆశించిన పని లభించకపోవడంతో ఆగ్రహం పెంచుకున్నాడు. ఆహార గిడ్డంగిలో ఆహార ప్యాకెట్లపై గడువు ముగింపు తేదీలను మారుస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వీడియో రికార్డింగ్ చేసి నేరుగా బహ్రెయిన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు, వాణిజ్య, ఆరోగ్య శాఖ అధికారులు గిడ్డంగులపై దాడులు చేసి గడువు ముగిసిన 14 వేల వివిధ ఆహార ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 29 మందిని అరెస్ట్ చేసారు. విచారణ అనంతరం, ఏడుగురు భారతీయులను విడుదల చేశారు. స్థానికులయిన యాజమానులతో పాటు– మొత్తం 19 మంది భారతీయులకు జైలు శిక్షలు విధించారు. హై కోర్టుకు అప్పీలుకు వెళ్లినా ఫలితం లేకపోయింది. కాగా, తమ వలన కష్టాలు ఎదుర్కొంటు–న్న భారతీయ కార్మికులకు వీలయినంతగా సహాయం చేసేందుకు సదరు సంస్థ సిద్ధమైంది. స్వదేశంలోని వీరి కుటు–ంబాలకు కూడా ప్రతి నెలా ఆర్థిక సహాయం చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నట్లు– సమాచారం. రెండేళ్ల జైలు శిక్ష అనంతరం ఈ కార్మికులను దేశం నుంచి బహిష్కరించాలని న్యాయస్థానం తీర్పునిచ్చింది.



# మట్టి గణపతులనే పూజిద్దాం

## సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక

**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణలో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంభందాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్.ప్రియాంక కోరారు. సోమవారం సమాచార శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమిషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గణేష్ చతుర్థి పది రోజుల పాటు– జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. రసాయనాలు, పి.ఓ.పి తో తయారు చేసిన గణపతి విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, ఈఒఊ రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీప్రసన్నను హింసించి చంపారు

## పోలీస్ స్టేషన్ ముందు కుటుంబీకుల ధర్నా

**ఖమ్మం, ఆగస్ట్ 25 :** ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో సంచలనం సృష్టించిన వివాహిత లక్ష్మీప్రసన్న అనుమానాస్పద మృతి కేసులో కుటుంబం ఆందోళనకు దిగింది. తమ కుమార్తెను అల్లుడు నరేశ్ రెండేళ్లుగా గృహనిర్బంధం చేసి, హింసించి చంపారని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సోమవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎదుట లక్ష్మీప్రసన్న బంధువులు ధర్నాకు దిగారు. ఆమె మరణానికి కారణమైన భర్తను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పీఎస్ ముందు ఆందోళన చేస్తుండటంతో రహదారిపై వాహనాలు స్తంభించిపోయాయి. నరేశ్‌తో వివాహ సమయంలో రెండెకరాల మామిడితోట, అర ఎకరం పొలంతోపాటు రూ.10లక్షల నగదు, రూ.10 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను కట్నంగా ఇచ్చామని లక్ష్మీప్రసన్న తల్లిదండ్రులు తెలిపారు. అశ్వారావు ఓపేటకు వెళ్లిన ఏడాదిపాటు తమ కుమార్తె మాట్లాడేది. రెండేళ్ల నుంచి ఆమెను చూపించలేదు, ఫోన్ చేసినా మాట్లాడనివ్వలేదు. మేము వెళ్లినా ఊర్లో లేదని ఏవేవో కారణాలు చెప్పి పంపించేవారు. ఆమెను గృహ నిర్బంధం చేసి ఆహారం పెట్టకుండా చంపేశారని వాపోయారు.

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్టు
- సీఎం ఓయూ పర్యటనపై హరీష్ రావు ఆగ్రహం



**హైదరాబాద్, ఆగస్టు 25 :** ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ఒక్క విద్యార్థులు మాత్రమే కాదు, యావత్ తెలంగాణ యువత ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తోంది," అని తెలిపారు. "ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికేడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలంతో విద్యార్థుల ఆవేదనను ఆపలేరు," అన్నారు.

### విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలి

"ఉస్మానియా విద్యార్థులు, నిరుద్యోగులు సింహాల్లా గర్జిస్తారు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తారు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలి," అని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నాం,"లిలి అని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప, 22 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రగతిశీలమైన పని ఏదీ లేదన్నారు. "జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్‌లెస్ క్యాలెండర్‌గా' మార్చారు,"లిలి అని మండిపడ్డారు.

### విద్యార్థుల అరెస్టు పిరికిపంద చర్య

సీఎం రేవంత్ ఓయూకి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం పిరికిపంద చర్య. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధం. వెంటనే వారిని విడుదల చేయాలి అని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఒక్క విద్యార్థి మీద పోలీసుల లాఠీ పడితే, తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద ఉంచుకున్నారు? అని ప్రశ్నించారు. తెలంగాణ మొత్తం సమాజం మీ హామీల గురించి నిలదీస్తోంది. మొత్తం సమాజం మీద నిషేధాజ్ఞలు విధించాలనుకుంటున్నారా? అని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, నిజానికి ఎమర్జెన్సీ రోజులను తెచ్చారు. ఏడో గ్యారంటీ పేరుతో ప్రజలను మోసం చేశారు అని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం, కేసీఆర్ హయాంలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప, నువ్వు (రేవంత్) 22 నెలల్లో ఏమి చేశావు? అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్‌ను జాబ్‌లెస్ క్యాలెండర్ చేశావు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని వాగ్దానం చేసి మోసం చేశావు. నిరుద్యోగ భృతి పేరుతో కూడా నయవంచన చేశావు అని విమర్శలు గుప్పించారు. 22 నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నావు అని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే, నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నావు అని విమర్శించారు. గ్రంథాలయాల్లో పోలీసుల లాఠీచార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగలగొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని హరీష్ రావు విమర్శించారు.

## దర్యాప్తుకు సహకరించండి

### ప్రభాకర్‌రావుకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మ-రోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్ రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

# కోదండరామ్‌పై మొసలి కన్నీరు

- దమ్ముంటే కోదండరామ్‌ను సీఎం చేయాలి
- ఓయూకు వెయ్యి కోట్లు ప్రకటించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్



**హైదరాబాద్, ఆగస్టు 25 :** ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోదండరామ్‌పై రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు అన్నారు. రేవంత్ రెడ్డిని హీరోగా పెట్టి 'ఆహా నా పెళ్లంట' సినిమా తీయొచ్చు అంటూ ఎద్దేవా చేశారు. ఓయూకు వెయ్యికోట్లు వెంటనే ప్రకటించాలి అని డిమాండ్ చేశారు.

### దమ్ముంటే కోదండరామ్‌ను సీఎం చేయాలి

కోదండరామ్ సీఎం పదవికి రేవంత్ రెడ్డికంటే అర్హుడు. నిజంగా ధైర్యముంటే రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసి, కోదండరామ్‌కు సీఎం కుర్చీ ఇవ్వాలి అని సూచించారు. నేను రాజకీయాల్లోకి రియల్ ఎస్టేట్ దందాల కోసం రాలేదు. నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల కోసం పనిచేశాను అని శ్రవణ్ అన్నారు. మా కష్టానికి, త్యాగానికి విలువ లేదా? ఎరుకులబిడ్డ కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇస్తే అడ్డుకున్నారు. మేము కోదండరామ్‌ను అడ్డుకోలేదు. మా గొంతు కోసేందుకు కోదండరామ్‌ను రేవంత్ రెడ్డి అడ్డుపెట్టారు అని విమర్శించారు. కోదండరామ్‌తో రేపే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించండి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కోదండరామ్‌ను అభ్యర్థిగా నిలబెట్టండి అని సవాలు విసిరారు. కోదండరామ్‌ను లిటిగేషన్‌లో ఎందుకు పెట్టారు? సీఎం కుర్చీకి గౌరవం ఇవ్వాలి అంటున్న రేవంత్ రెడ్డి, మంత్రి పదవికి, వీసీ పదవికి గౌరవం ఎందుకు ఇవ్వడం లేదు? అని ప్రశ్నించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికీ ఆత్మీయత ఎక్కువ. ఆయన సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారు. అప్పులపై స్పీకర్ అబద్ధాలు చెప్పారు అని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రూ.3,50,520 కోట్ల అప్పులు చేసినట్లు కేంద్ర మంత్రి పార్లమెంటులో చెప్పారు. స్పష్టంగా చెప్పిన ఈ సమాచారం రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు సమాధానం రూపంలోనే వచ్చింది, అని గుర్తుచేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ప్రాణత్యాగాలు చేసారు. కానీ రేవంత్ మాత్రం చంద్రబాబు సంకంలో ఉన్నారు అని ఎద్దేవా చేశారు. నేనే కుమార్‌ను ఓయూ వీసీ చేశానని చెప్పే రేవంత్ రెడ్డి మాటలు ఆయనలో ఉన్న భూస్వామ్య, ఫ్యూడలిజం మనస్తత్వాన్ని బయటపెడుతున్నాయి అని ఆరోపించారు.

### 60 వేల ఉద్యోగాలు గుర్తించినవా? సృష్టించినవా?

ఓయూలో కాళేశ్వరం గురించి మాట్లాడే రేవంత్ రెడ్డి, జీవో 29 పేరుతో విధ్వంసానికి పాల్పడ్డారు. కోర్టుల్లో ఉన్న అంశాల గురించి మాట్లాడటం ద్వారా కోర్టులను, కోర్టు తీర్పులను అవమానిస్తున్నారు అని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రం మొత్తం తిరిగి, నిరుద్యోగులు బస్సులు వేసుకుని నిన్ను సీఎం చేశారు. 60 వేల ఉద్యోగాలు గుర్తించినవా? సృష్టించినవా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూలో రేవంత్ రెడ్డి చంపింది ఏనుగులు, సింహాలు కాదు.. జింకలు, నెమళ్లని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని తెలిసి రేవంత్ రెడ్డికి భయం మొదలైంది. ఉస్మానియా భూములను బీఆర్ఎస్ ప్లాట్లుగా మార్చి అమ్ముకుంటారని ఆయన ఆరోపిస్తున్నారు అని పేర్కొన్నారు. గచ్చిబౌలి భూములను ప్లాట్లుగా మార్చి అమ్ముకున్నది ఎవరు? దాని గురించి ప్రజలకు చెప్పాలి అని డిమాండ్ చేశారు.



## మోసం చేయండలో ఇద్దరూ ఇద్దదే

- ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ, రేవంత్
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సీఎం
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని, ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు – అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## గేట్ పరీక్షకు 28 నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** దేశంలోని ఐఐటీ-లు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల పక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించన్నట్లు ఐఐటీ గువాహటి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

## ఉల్లి లారీ బోల్తా : ట్రాఫిక్ జామ్

**సంగారెడ్డి, ఆగస్ట్ 25 :** సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ శివారులో ఉల్లిగడ్డ లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడింది. దీంతో ముంబై జాతీయ రహదారిపై ఆరు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఆదివారం రాత్రి ఉల్లిలోడుతో వెళ్తున్న లారీ ఇస్నాపూర్ వద్ద అదుపుతప్పి నేషనల్ హైవేపై డివైడర్‌ను ఎక్కించడంతో బోల్తాపడింది. దీంతో లారీలోని ఉల్లి బస్తాలు రహదారిపై పడిపోయాయి. సోమవారం మధ్యాహ్నం అవుతున్నప్పటికీ లారీని అక్కడి నుంచి తీయలేదు. మరోవైపు రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నిదానంగా కదులుతుండటంతో ఓ అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. వాహనదారులు, యువత కలిసి డివైడర్ పై నుంచి అంబులెన్స్‌ను రోడ్డు దాటించడంతో అది వెళ్లిపోయింది.

## బిడ్డ కోసమే కడియం పార్టీ మారారు

- తన రాజకీయ సమాధిని తానే కట్టుకున్నారు
- మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య విమర్శలు



**జనగామ, ఆగస్ట్ 25 :** ఫిరాయింపుల్లో ముందు వరుసలో ఉన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నానో చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడని మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరాని స్వయంగా కడియం శ్రీహరి చెప్పా రు. అభివృద్ధి కోసమే పార్టీ మారారని కడియం అంటున్నారు. కడియం శ్రీహరి అప్రూవర్‌గా మారారు. కడియం శ్రీహరికి అభివృద్ధి ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు. 15 ఏళ్లు మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు అభివృద్ధి గుర్తుకు రాలేదా అని నిలదీశారు. తన బిడ్డను ఎంపీ చేయడం కోసం కడియం శ్రీహరి పార్టీ మారారు. తన రాజకీయ సమాధిని తానే కట్టుకున్నారన్నారు. ఆయన విదేశాల్లో ఆస్తులు సంపాదించు కున్నారు, హైడల్ ప్రాజెక్టులు అమ్ముకున్నారని ఆరోపించా రు. విద్యాశాఖ మంత్రిగా పోస్టులు అమ్ముకున్నారు. కడియం శ్రీహరి అభివృద్ధి కావడం తప్పా స్టేషన్ ఘన్ పూర్‌ను అభివృద్ధి చేయలేదని విమర్శించారు. జస్టిస్ బి.ఆర్.గ వాయ్ మూడు నెలల గడువు ఇచ్చి స్పీకర్ నిర్ణయం తీసుకో వాలని డైరెక్షన్ ఇచ్చారు. స్పీకర్ రాజ్యాంగాన్ని పరిరక్షిం చాలి. అంబేద్కర్ పైన గౌరవం ఉంటే స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు వింటే స్పీకర్ కోర్టు ధిక్కరణ కిందకు వస్తారు. కడియం శ్రీహరి అంటే అవినీతి తిమింగలం అని మండిపడ్డారు. కాంట్రాక్టర్ల నుంచి పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడ్డారు. బినామీ పేర్లతో కడియం శ్రీహరికి ఆస్తులు ఉన్నాయని పేర్కొన్నారు.టిక్కెట్ ఇవ్వకపోతే పార్టీ మారతనని కడియం శ్రీహరి కేసీఆర్ ను బ్లాక్ మెయిల్ చేశారని విమర్శించారు. కడియం శ్రీహరికి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు.

## మరో రేవ్ పార్టీ భగ్నం

### పట్టుబడ్డ వారిలో రాజమండ్రి డిప్యూటి తహసిల్దార్

**హైదరాబాద్, ఆగస్టు 25 :** మరో రేవ్పార్టీని పోలీసులు భగ్నం చేశారు. ఈగల్ టీమ్.. గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్ పార్టీ భగ్నం చేశారు. మాదాపూర్ డీసీపీ వినీత్ దీనికి సంబంధించి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్‌లో రైడ్ నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని, అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ పెడ్లర్లు తేజ, విక్రమ్ తోపాటు, ముగ్గురు వినియోగదారులు నీలిమ, పురుషోత్తం, భార్గవ్ ఉన్నారు. ట్రాన్స్‌పోర్టర్ చందన్ కూడా వీరిలో ఉన్నారని డీసీపీ చెప్పారు. నిందితుల నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, 20 గ్రాముల కొకైన్, 08 ఎక్స్టసీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంఏ సీజ్ చేశామని డీసీపీ తెలిపారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన రాహుల్, మణిదీప్ ఇద్దరు పరారీలో ఉన్నారని డీసీపీ అన్నారు. విక్రమ్, తేజ, నీలిమ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా, రాజమండ్రిలలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ న్యూ ఇయర్ సందర్భంగా గోవాలో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. అందులో నీలిమ కూడా ఉన్నారు. పట్టుబడ్డ నిందితులు ప్రతిసారీ రేవ్ పార్టీకి రాహుల్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఈ కేసులో పట్టు-బడ్డ డ్రగ్ పెడ్లర్ విక్రమ్.. మల్నాడు రెస్టారెంట్ సూర్యకు స్నేహితుడు.అని డీసీపీ తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు మణిదీప్ డిప్యూటీ- తహసిల్దార్ గా పని చేస్తున్నాడు. మణిదీప్ రాజమండ్రిలో ఉంటూ, రాజమండ్రితో పాటు గోవాలో పార్టీలు అరేంజ్ చేస్తాడు. రాజమండ్రిలో మణిదీప్‌కు సొంత ఫాంహౌస్ ఉంది. అక్కడ కూడా రేవు పార్టీలు ఏర్పాటు-చేశాడు. నీలిమకు, తేజకు మణిదీప్ డ్రగ్స్ అలవాటు-చేశాడు. విక్రమ్, నీలిమ ఐటీ- ఉద్యోగులు. తేజకు క్లౌడ్ కిచెన్ బిజినెస్ ఉంది. బిజినెస్‌లో లాభాలు రాకపోవడంతో రేవు పార్టీ అరేంజ్ చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన రాహుల్ కు నైజీరియన్ మైక్ డ్రగ్స్ సప్లయ్ చేసాడు. తేజా డబ్బులు ఇస్తే చందన్ డ్రగ్స్ తీసుకు వస్తాడు. బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున ఈ డ్రగ్స్ తీసుకు వచ్చారు.

## ఏసీబీకి చిక్కిన వ్యవసాయాధికారి

### లంచం తీసుకుంటుండగా పట్టివేత


**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 25 :** ఏసీబీ ఎన్ని దాడులు చేస్తున్నా ఎంత మందిని అరెస్టు చేస్తున్నా అధికారుల చేతివాటం మారటం లేదు. ఏసీబీకి దొరికితే ఉద్యోగం రిస్క్‌లో పడుతుందని కూడా ఆలోచించకుండా టేబుల్ కింద చేయి పెడుతూనే ఉన్నారు. సోమవారం కొత్తగూడెం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికారు. లక్ష్మీదేవి పల్లి మండలం బంగారు చిలక గ్రామంలోని ఫర్టిలైజర్ షాప్ యజమాని నుంచి రూ. 50 వేల లంచం డిమాండ్ చేయగా... ఇవాళ రూ.25 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. యూరియా అమ్మకాల కోసం షో కాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపసంహరించుకునేందుకు రూ 25 వేలు తన కార్యాలయం విద్యానగర్ లో లంచం తీసుకుంటుండగా ఏసీబీడి ఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏసీబీ డీఎస్పీ వై రమేష్.. కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడిఏ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడీఏ ÷ఖ.నరసింహారావు ఫెర్టిలైజర్ షాపు యజమాని వద్ద 25 వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లక్ష్మిదేవిపల్లి మండలంలోని బంగారు చెలక గ్రామంలో యూరియా అమ్మకాలు చేస్తున్న ఫెర్టిలైజర్ షాప్ దగ్గరకు ఏడిఏ నరసింహారావు వెళ్లారు. షాపు వారిని సంబంధిత కాగితాలు తీసుకొని ఏడీఏ ఆఫీస్ కు రావలసిందిగా ఆదేశించారు. షాపు ఓనరు కాగితాలు తీసుకొని అగ్రికల్చర్ ఆఫీస్ కు రాగా మీ దగ్గర ఫార్మ్ లేదని, ఇన్ వాయిస్ ప్రాపర్‌గా లేదని రూ.50వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లంచం ఇచ్చుకోలేమని బతిమిలాడినప్పటికీ ఇవ్వక పోతే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని బెదిరించడంతో షాపు ఓనర్ ఏసీబీని ఆశ్రయించాడు. షాపు ఓనర్ ని లంచం అడిగిన వాయిస్ రికార్డుతో పాటు ఈ రోజు రూ.25000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కలర్ టెస్టింగ్‌లో సైతం ఏడిఏ నరసింహారావు దొరికినట్లు ఏసీబీ డీఎస్పీ వై రమేష్ తెలిపారు.

## చేవెళ్లలో రోడ్డు ప్రమాదం

### తండ్రీకుమార్తె మృతి

**చేవెళ్ల:** సిమెంట్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ద్విచక్ర వాహనంపై వెళ్తున్న తండ్రీకుమార్తె మృతి చెందిన ఘటన చేవెళ్లలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం బీరెల్లి గ్రామానికి చెందిన తాంద్ర రవీందర్(32) కుమార్తె కృప(13) మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామ శివారులోని గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. సోమవారం సాయంత్రం కుమార్తెను పాఠశాల నుంచి ఇంటికి బైక్‌పై తీసుకెళ్తుండగా పట్టణ కేంద్రంలోని హైదరాబాద్-బీజాపూర్ రహదారిలో ఓ లారీ వచ్చి తాకింది. దీంతో బైక్‌పై ఉన్న రవీందర్, కుమార్తె కృప లారీ చక్రాల కింద పడిపోయారు. దీంతో రవీందర్ అక్కడికక్కడే మృతి చెందగా.. కొన ఊపిరితో ఉన్న కృపను చేవెళ్ల ఆస్పత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## పురోహితుడిని మోసం చేసిన సైబర్ నేరగాళ్లు



**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** నగరంలో 52 ఏళ్ల పురోహితుడిని సైబర్ నేరగాళు మోసం చేశారు. పూజ పేరుతో రూ.6లక్షలు కాజేశారు. ఈ ఘటన పాతబస్తీ పురానాపూ ల్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నట్లు నేరగాళ్లు చెప్పారు. కల్నల్ సర్ ఆరోగ్యం బాగాలేదని.. 11 రోజుల పూజ కోసం 21 మంది పురోహితులు కావాలని తెలిపారు. అడ్వాన్స్ కింద రూ.3లక్షలు చెల్లిస్తామని చెప్పి.. తొలుత రూ.10 పంపారు. వీడియో కాల్ చేసి మిగతా డబ్బు పంపుతామని నమ్మించి డెబిట్ కార్డు, పిన్ వివరాలను తీసుకున్నారు. దాని నుంచి విడతల వారీగా నేరగాళ్లు రూ.5.99లక్షలు కాజేశా రు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు వెంటనే 1930కి కాల్ చేశాడు. దీనిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆర్థిక దివాళాపై ఎన్నాళ్లీ మౌనం!




ఉద్యోగులకు నెలాఖరులో జీతం ఇవ్వడాన్ని ప్రభుత్వ విజయంగా చూపించుకుం టున్నారు. పెన్షన్లు చెల్లించడం, ఇంటింటికి తిరిగి రేషన్ కార్డులు, రేషన్ సరఫరా చేయడం ఘనతగా చెప్పుకుంటున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచులు, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులు మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అసమర్థంగా కిలోకు కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తూ సమాజాన్ని దిక్కుతోచని స్థితిలోకి నెట్టుతున్నారు. ప్రజలను చేతకాని వారిగా తయారు చేసి, కేవలం ఓటు వేయడానికే ఉపయోగపడే యంత్రాలుగా మలుస్తున్నారు. దీంతో ఆస్పత్రుల అభివృద్ధి, స్కూళ్ల వృద్ధి లేకుండా పోయింది. రోడ్ల నిర్మాణం ఆగిపోయింది. ప్రజల డబ్బుతో అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన చోట పాలకులు దుబారా చేస్తున్నారు. మోడీ నుండి చంద్రబాబు, రేవంత్ వరకూ ఇదే విధానం పాటిస్తున్నారు. ఈ విధంగా ఉచిత పథకాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దివాళా తలుపుతట్టినా, ఎవరూ ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ధిదారులు ప్రశ్నించరనే స్థితి. ఉచిత పథకాల అమలుపై సమీక్ష జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల అభివృద్ధి పేరుతో డబ్బు ఖర్చు చేయడం పేరుకే అభివృద్ధి. వాస్తవంగా ఇది ప్రజల పన్నులు దుర్వినియోగం చేయడమే. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం? అని అర్థం చేసుకోవడం కూడా కష్టం. అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించాలంటే బ్యాంకుల ద్వారా రుణాలు, ఉపకరణాలు అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గుతున్న ప్రజలు చిన్న పరికరాల ద్వారా జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి వారికి అవసరమైన సహాయం చేయడం వలన జీవనోపాధిలో మార్పు వస్తుంది. కానీ ఆర్థిక పరిస్థితిని గమనించకుండా ఇచ్చిన హామీలను అమలు చేయడం రాజకీయ మోసం అవుతుంది. ఉచిత పథకాలు అన్నీ ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలో ఉండలేవు. రాష్ట్రం ఒక ఉచిత పథకం అమలు చేస్తే, ప్రజలు "వద్దు" అనలేరు. ఉచిత పథకాలను నిషేధించే చట్టాన్ని కేంద్రం తీసుకువస్తే, అది చట్టబద్ధతకు లోబడి ఉండాలి. అందుకే దేశవ్యాప్తంగా ఈ అంశంపై చర్చ జరగాలి.

ఒక పార్టీ అధికారంలోకి వచ్చి అమలు చేసే ఉచిత పథకాలకు ఆర్థిక సామర్థ్యం ఉండాలి. అప్రయోజన కరంగా అప్పులు చేసి, పథకాలను అమలు చేయడం సమంజసం కాదు. అభివృద్ధి కోసం, రేపటి తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పథకాలను రూపొందించాలి. విపక్షాలు కూడా ఓట్లు కోసమే ప్రశ్నించడం లేదు. పన్నులు కట్టే ప్రజలు ప్రశ్నించడం లేదు. మేధావులు మౌనంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు పందేరాలతో రాష్ట్రాలను అప్పుల ఊబిలో నెట్టేస్తున్నాయి. వడ్డీలకే వేల కోట్లు ఖర్చవుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచుకు చేరుకున్నాయి. రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు ఇప్పటికే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా పార్టీలు ఆర్థిక పరమైన స్థిరత్వాన్ని దృష్టిలో పెట్టుకోకపోవడం బాధాకరం. పథకాలన్నీ ఉచిత పంచకాలే అయితే, ఆర్థిక సంక్షేమానికి ఏమి మిగులుతుంది? ఏపీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలంలో నగదు బదిలీలు నిత్యకృత్యంగా మారాయి. దాంతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది. ఇలాంటి పథకాలపై ఎక్కడో ఒకచోట నియంత్రణ ఉండాలి. అభివృద్ధి పనులకు దోహదపడే విధంగా ఖర్చులు జరగాలి. నేరుగా డబ్బులు పంపిణీ చేయడం మానకపోతే, దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుంది. "డబ్బులు పంచడమే అభివృద్ధి" అన్న ప్రచారాన్ని ప్రజలు ఖండించాలి. ఉచిత పథకాల్లో సమతుల్యత అవసరం. దీనిపై సుప్రీంకోర్టు గతంలో అభిప్రాయపడిన విషయం మనం గుర్తుంచుకోవాలి. పార్లమెంట్‌లో చర్చ జరగాలి. ఏది ఉచితం? ఏది అనుచితం? అనే అంశాలపై ప్రజల అభిప్రాయాలు సేకరించాలి. గ్రామ స్థాయిలో కూడా రాజకీయ పథకాలపై చర్చ జరగాలి. ప్రజలు కూడా చురుకుగా పాల్గొనాలి.

విపక్షాలు ఉచిత హామీలకు మోజుపడి హామీలు గుప్పించకూడదు. ఉచితాల అవసరాన్ని ప్రజలే నిర్ణయించాలి. ఉచితంగా డబ్బులు వస్తున్నాయన్న తప్పుడు మాయలో ప్రజలు ఉండకూడదు. అసలు అవి ప్రజలే చెల్లించిన పన్నుల రూపంలో తిరిగి వస్తున్న డబ్బులు అనే విషయం గుర్తించాలి. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఉచిత హామీలపై నియంత్రణ విధించాలి. చట్టపరంగా ఈ అంశంపై ఒక నిర్ణయం తీసుకోవాలి. దేశ ఆర్థిక స్థితి, ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి చర్యలు అవసరం. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ ప్రారంభించాల్సిన అవసరం వచ్చింది. మోడీ ప్రభుత్వం ఈ చర్చకు ముందుకు వచ్చే అవకాశం తక్కువగా ఉన్నప్పటికీ, నిజాయితీగల నాయకులు ముందుకు రావాలి. పార్లమెంటులో కాకపోయినా రాష్ట్ర చట్ట సభల్లో చర్చ జరగాలి. ప్రజల్లో చర్చ మొదలవాలి. తమ డబ్బులను దుర్వినియోగం చేస్తున్న రాజకీయ నాయకులపై ప్రజలు స్పష్టంగా స్పందించాలి. అప్పుడే దేశ ఆర్థిక భవిష్యత్తు పటిష్టంగా ఉంటుంది.

# ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి

## బోగస్ ఓట్ల ఏరివేత పక్కాగా సాగాలి




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25 :** ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరక్కపోవడం, దానిని తప్పనిసరి చేయక పోవడంతో ఓటర్ల జాబితా ఎప్పుడూ గందరగోళానికి, విమర్శలకు గురవుతోంది. బీహార్ వ్యవహారంలో ఇది విమర్శలకు దారితీసింది. ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రియ అభిసు పాలయ్యింది. చివరకు సుప్రీం జోక్యం చేసుకునే పరిస్తితి వచ్చింది. విపక్షాలు ఆందోళనతో పార్లమెంట్‌ను స్తంభించ చేశాయి. ఈ క్రమంలో పక్కా ఓటరు నమోదు ప్రక్రియ అన్నది సవాల్‌గా తీసుకోవాలి. గతంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినా అది ముందుకు సాగలేదు. ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపినా, బీహార్‌లో విమర్శల పాలయ్యింది. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందించవచ్చు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగించేయాలి. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టడం ముఖ్యం. దేశం యావత్తూ ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగితే పంచాయితీ ఉండదు. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టాలి. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువం టి వాటికి చెక్ పెట్టే అవశం ఉంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తించవచ్చన్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించ వచ్చు. ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే ఇతర రాష్ట్రాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలి. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. వీటితో పాటు డబుల్ ఓటరు కార్డు లున్న వారికి ఇప్పటికే సమాచారం అందించి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తారు.

# కొనసాగుతున్న యూరియా కష్టాలు



**నల్గొండ, ఆగస్ట్ 25 :** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గత పక్షం రోజులుగా ఇదే పరిస్తితి ఉంది. దీంతో రైతులు మండిపడుతున్నారు. పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. త్రిపురాంతకం, శాలిగౌరారం పీఏసీఎస్‌ల వద్ద క్యూలైన్లలో ఆధార్ కార్డులు, చెప్పులుపెట్టి నిరీక్షిస్తున్నారు. మరోవైపు సూర్యాపేట జిల్లా అనంతగిరిలో ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూ కట్టారు. పలు కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పహారా కాస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందేలా చర్యలు చేపడుతున్నారు.

# రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహరణ

## ఢిల్లీ పోలీసులకే రోణ బాధ్యతలు అప్పగింత

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25 :** ఢిల్లీ ముఖ్యమంత్రికి కల్పించిన జెడ్ కేటగిరీ సీఆర్‌పీఎఫ్ సెక్యూరిటీని కేంద్రం ఉపసంహరించుకున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇకపై ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రత కల్పించనున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై దాడి చేసిన నేపథ్యంలో కేంద్రం సీఎంకు జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించింది. ముఖ్యమంత్రికీ భద్రత కల్పించాలని కేంద్ర హోమ్ శాఖ సీఆర్‌పీఎఫ్‌ను ఆదేశించింది. ఈ భద్రతను మరింత కాలం పొడిగించొచ్చన్న వార్తలు వెలువడ్డాయి. అయితే, కేంద్రం ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ భద్రతా ఏర్పాట్లను తొలగించేందుకు నిర్ణయించింది. ఇకపై సీఎం భద్రత వ్యవహారాలను ఢిల్లీ పోలీసులు పర్యవేక్షించనున్నారు. సీఎం రేఖ గుప్తా సివిల్ లైన్స్‌లోని 'జన్ సున్‌వాయి' కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఈ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సక్రియా రాజేశ్‌భాయ్ ఖిమ్జి ఆటోడ్రైవర్ అని, అతడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన వాడని పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తులో భాగంగా పోలీసులు.. సీఎం నివాసంలో భద్రతా లోపాలను కూడా గుర్తించారు. ఈ లోపాల కారణంగా పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను హోం మంత్రిత్వ శాఖకు పంపించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ప్రధాని మోదీ డిగ్రీ వ్యవహారం..

## 'సీఐసీ' ఆదేశాలను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు




**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ ఢిల్లీ విశ్వవిద్యాలయానికి కేంద్ర సమాచార కమిషన్ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు పక్కనపెట్టింది. ఈ మేరకు ఫిబ్రవరి 27న రిజర్వ్ చేసిన తీర్పును జస్టిస్ సచిన్ దత్తా నేడు వెలువరించారు. నీరజ్ అనే వ్యక్తి ప్రధాని మోదీ డిగ్రీ వివరాల కోసం సమాచార హక్కు చట్టం కింద సీఐసీకి దరఖాస్తు పెట్టారు. ప్రధాని 1978లో బీఏ పూర్తి చేశారు. దీంతో ఆ ఏడాది బీఏ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి రికార్డుల తనిఖీకి 2016 డిసెంబరులో ప్రధాన సమాచార కమిషనర్ అనుమతించారు. దీన్ని డీయూ సవాలు చేయగా.. 2017 జనవరిలో ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. తెలుసుకునే హక్కు కన్నా వ్యక్తిగత గోప్యతా పరిరక్షణ హక్కు మిన్న కాబట్టి.. సీఐసీ ఉత్తర్వును కొట్టివేయాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించడానికి యూనివర్సిటీ సిద్ధంగానే ఉన్నా.. ఆర్టీఐ కింద ఈ వివరాలను అపరిచితులతో పంచుకునేందుకు సుముఖంగా లేదని తెలిపారు. విద్యార్థుల రికార్డులకు తాము సంరక్షణదారులమనీ, ఇతరుల ఆసక్తిని తృప్తిపరించేందుకు ఆ రికార్డులను ఆర్టీఐ కింద బయటపెట్టాల్సిన అవసరం లేదని డీయూ పేర్కొంది.

# 'రీల్స్ చేయొద్దు.. బ్యూటీ పార్లర్ తెరవొద్దు'

## నొయిడా కేసులో కీలక విషయాలు



**నోయిడా :** అదనపు కట్నం కోసం గ్రేటర్ నోయిడాకు చెందిన వివాహిత నిక్కీని ఆమె భర్త, అత్తమామలు చిత్రహింసలకు గురిచేసి నిప్పంటించిన విషయం తెలిసిందే. ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిక్కీ ఆమె సోదరి కాంచన్ గతంలో బ్యూటీపార్లర్ నడిపేవారని.. కొన్ని రోజుల క్రితం దానిని మూసేశారని పోలీసులు తెలిపారు. తమ బ్యూటీపార్లర్‌ను తిరిగి ప్రారంభించాలని గురువారం నిక్కీ, కాంచన్ ప్లాన్ చేస్తుండగా దానిని విపిన్, అతడి తల్లిదండ్రులు వ్యతిరేకించారు. బ్యూటీపార్లర్ నడపడం, రీల్స్ చేయడం వంటివి తమ కుటుంబసభ్యులు ఇష్టపడరని స్పష్టం చేయడంతో ఇరువురి మధ్య వాదన చోటుచేసుకుందన్నారు. అనంతరం నిక్కీపై తీవ్రంగా దాడి చేసి.. ఆమె ఒంటికి నిప్పంటించినట్లు తెలిపారు. తమ బ్యూటీపార్లర్‌ను ప్రమోట్ చేయడానికి నిక్కీ, కాంచన్ 'మేక్‌ఓవర్ బై కాంచన్' పేరుతో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఛానళ్లను నడిపేవారు. ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు 54,500 మంది ఫాలోవర్లు ఉండగా.. నిక్కీ ప్రైవేట్ ఖాతాకు 1,147 మంది ఫాలోవర్లు, కాంచన్ ఖాతాకు 22,000 మంది ఫాలోవర్లు ఉన్నారు. బ్యూటీ పార్లర్ నడిపి తాము సంపాదించిన డబ్బు కూడా అత్తింటివారు తీసుకునేవారని కాంచన్ పేర్కొంది. 2016లో తమ ఇద్దరు కుమార్తెలను ఒకే కుటుంబానికి ఇచ్చి వివాహం చేసినప్పటి నుంచి నిక్కీని, కాంచన్‌ను అత్తంటివారు కట్నం కోసం వేధించేవారని వారి తల్లిదండ్రులు పేర్కొన్నారు. అంతేకాకుండా ఇద్దరు అన్నదమ్ములకు వేరే మహిళలతో అక్రమ సంబంధాలు ఉన్నాయని.. ఈ విషయంలో పలుమార్లు కుటుంబంలో గొడవలు అయ్యాయని మృతురాలి సోదరి కాంచన్ తెలిపింది. వివాహ సమయంలో పెద్ద మొత్తంలో కట్నం ఇచ్చినప్పటికీ అదనపు కట్నం కోసం తరచూ వేధించేవారని ఆవేదన వ్యక్తం చేసింది.



# ఇదెప్పుడు ఆగుతుంది

## కమెడియన్ల జోకులపై సుప్రీం సీరియస్

**న్యూఢిల్లీ :** దివ్యాంగుల మనసు నొప్పించే జోకులు వేసే కమెడియన్లపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. స్టాండప్ కామెడీ పేరుతో దివ్యాంగులను లక్ష్యంగా చేసుకోవడం తగదని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వైఖరి ఎప్పుడు ఆగుతుందని వ్యాఖ్యానించింది. ఇలాంటి షోల్లో పాల్గొని అనుచిత వ్యాఖ్యలు చేసినవారు తమ సామాజిక మాధ్యమాల్లో కూడా క్షమాపణలు చెప్పాలని ఆదేశించింది. సమయ్ రైనా, విపున్ గోయల్ తదితర కమెడియన్లు దివ్యాంగుల మనసు బాధించేలా జోకులు వేశారని ఎస్ఎంఏ క్యూర్ ఫౌండేషన్ సుప్రీంలో వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. 'ఇండియాస్ గాట్ లాటెంట్' షోలో యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలపై దాఖలైన పిటిషన్లతో పాటు దీనిని విచా రించింది. ఈ వ్యాఖ్యలకు బాధ్యులైనవారు క్షమాపణలు చెప్పారని ఫౌండేషన్ తరఫు న్యాయవాది అత్యున్నత న్యాయస్థానికి వెల్లడించారు. ఈసందర్భంగా రైనా దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌పై సుప్రీం స్పందించింది. "రైనా తనను తాను అమాయకుడిగా చిత్రీకరించుకొని, తర్వాత క్షమాపణలు చెప్పారు. ఈ ఒక్క కేసుకే పరిమితం కాకుండా.. భవిష్యత్తు సవాళ్లను దృష్టిలోఉంచుకొని ప్రభు త్వం నిబంధనలు రూపొందించాలి. మన జీవితంలో హాస్యం ఒక భాగం. ఇతరులను ఎగతాళి చేయడం ప్రారంభించినప్పుడు.. సున్నితత్వాన్ని కోల్పోతుంటారు. భారత్ ఎన్నో జాతుల సమూహం. ఇప్పుడు ఎంతోమంది ఇన్‌ఫ్లు యెన్సర్లు ఉన్నారు. వారు తమ వ్యాపారకోణంలో వ్యాఖ్యలు చేస్తున్నప్పుడు.. ఇతరుల మనోభావాలను దెబ్బతీయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. హక్కులు, విధులకు మధ్య సమతుల్యం ఉండాలి" అని కోర్టు వ్యాఖ్యానించింది. "మేం బేషరతుగా క్షమాపణలు చెప్పాం. గత ఆదేశాలకు అనుగుణంగా ప్రతివాదులంతా హాజరయ్యారు" అని రైనా తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. "ఈ రోజు దివ్యాంగులు. తర్వాత మహిళలు, వృద్ధులు, చిన్నారులు కావొచ్చు. ఇదంతా ఎక్కడ ఆగుతుంది..?" అని సుప్రీం ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యవహార శైలిపై జరిమానా విధిస్తామని హెచ్చరించింది. అలాగే వారి యూట్యూబ్ ఛానళ్లలో కూడా క్షమాపణలు తెలియ జేయాలని ఆదేశించింది.




# బ్యాంక్ క్రెడిట్‌ను విస్తరించేందుకు చర్యలు : ఆర్‌బీఐ గవర్నర్

**ముంబయి :** అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నవాటిని అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. వార్షిక బ్యాంకింగ్ సదస్సులో ఆయన సోమవారం మాట్లాడుతూ బ్యాంక్ క్రెడిట్‌ను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇన్వెస్ట్‌మెంట్ సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాలన్నారు. అప్పుడు దేశాభివృద్ధి ముందుకువెళుతుందని చెప్పారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుందన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయని మల్హోత్రా అభిప్రాయపడ్డారు. ఒడిదొడుకులను ఎదుర్కొంటూ ఆశావాహ పరిస్థితి కొనసాగుతుందన్నారు. భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించేందుకు రంగం సిద్ధమైందన్నారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని చెప్పారు. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతుంద న్నారు. ఇప్పుడు సమృద్ధ భారత్‌పై పనిచేయాలని సూచించారు. త్వరలో ఏర్పాటుచేయనున్న రెగ్యులేటరీ రివ్యూ సెల్ నిబంధనలను ప్రతి 5-7 ఏళ్లకు ఒకసారి సమీక్షిస్తుందని చెప్పారు.



## పెన్షన్ ఉద్యోగుల హక్కు ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్ గౌడ్**

**ఆలేరు, రాజముద్ర న్యూస్:** సెప్టెంబర్ 1 వ తేదీ 2004 తరువాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సి పి ఎస్ విధానాన్ని వర్తింపచేయడం వల్ల ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం లేక వృద్ధాప్యంలో ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని సి పి ఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని తెలంగాణ సి పి ఎస్ ఉద్యోగుల సంఘం టి జి సి పి ఎస్ ఇ యు రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్ గౌడ్ అన్నారు. సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ సి పి ఎస్ ఉద్యోగుల సంఘం టి జి సి పి ఎస్ ఇ యు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో చేపట్టిన పాత పెన్షన్ సాధనకై సి పి ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో సి పి ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ మాట్లాడుతూ రిటైర్మెంట్ అనంతరం ఆర్థిక భద్రత ఉంటేనే వృద్ధాప్యంలో వారు ఆత్మ గౌరవంతో జీవిస్తారని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగ విరమణ చేసిన సి పి ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ టి జీ సి పి ఎస్ ఇ యు ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయుటకై రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో చేపట్టిన సి పి ఎస్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఆలేరు తహశీల్దారు కార్యాలయంలో సి పి ఎస్ ఉద్యోగులను కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఆసరా పెన్షన్ కన్నా తక్కువ వస్తున్న సి పి ఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ దశాబ్ద కాలంగా సి పి ఎస్ ఉద్యోగులు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ మహాసభలో మేము అధికారంలోకి వచ్చాక సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి మ్యానిఫెస్టోలో పెట్టినప్పటికీ సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయకుండా కాలయాపన చేయడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. పాత పెన్షన్ ప్రకటన కోసం రెండు లక్షల పై చిలుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు ఎదురు చూస్తున్నాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సి పి ఎస్ విధానాన్ని రద్దు చేశారని మన రాష్ట్రంలో కూడా సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి 1980రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీ జీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు బానాల రాంరెడ్డి, టీ జీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం, టి జి సి పి ఎస్ సి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగ నర్సింహులు, టి జి ఆర్ ఎస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజిత, స్థానిక తహశీల్దారు అంజనేయులు, డిప్యూటీ తహశీల్దార్ ప్రదీప్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అమెరికాలో లాబీయింగ్‌కు భారత్ ముమ్మర యత్నాలు..

**యూఎస్ :** అమెరికా విధించిన అదనపు సుంకాలు అమల్లోకి రావడానికి కొన్ని రోజుల ముందే భారత్ లాబీయింగ్ యత్నాలను ముమ్మరం చేసింది. ఈక్రమంలో అక్కడి ప్రభుత్వంతో వ్యూహాత్మక అంశాల్లో కమ్యూనికేషన్లు నిర్వహించడం, సోషల్ మీడియా, మీడియా రిలేషన్స్, డిజిటల్ ఆడిట్ వంటి వాటిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక సంస్థను నియమించుకొంది. ఫారెన్ ఏజెంట్ రిజిస్ట్రేషన్ ఫైలింగ్ ప్రకారం.. భారత దౌత్య కార్యాలయం నెలకు 75,000 డాలర్లు చెల్లించేలా మూడు నెలలకు మెర్క్యురీ పబ్లిక్ అఫైర్స్ సంస్థతో ఒప్పందం చేసుకొంది. ఇది ఆగస్టు 15 నుంచి అమల్లోకి వచ్చింది. మెర్క్యురీ సంస్థ మాజీ రిపబ్లికన్ సెనెటర్ డేవిడ్ విట్టర్, 2020 ట్రంప్ ట్రాన్సిషన్ బృందం కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా చేసిన బ్రయాన్‌తో కలిసి భారత్ కోసం పనిచేస్తుంది. న్యూయార్క్ రాష్ట్రానికి సెనెటర్‌గా ఎన్నికైన తొలి ఇండో–అమెరికన్ కెవిన్ థామస్ సాయం చేయనున్నా రు. ప్రస్తుతం ట్రంప్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సూసీ విలిస్‌కు మెర్క్యురీ సంస్థతో సంబంధాలున్నాయి. 2024 వరకు ఆమె ఈ సంస్థ కోసం రిజిస్టర్డ్ లాబీయిస్ట్‌గా పనిచేశారు. ఆ తర్వాత శ్వేతసౌధంలో బాధ్యతలు చేపట్టారు. బ్రయాన్ గతంలో ట్రంప్ ప్రచార బృందంలో, జేడీవాన్స్ సెనెట్‌కు పోటీ చేసినప్పుడు పనిచేశారు.

### విమర్శలు వచ్చాక..

ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత పాకిస్థాన్ చాలా వేగంగా ఆయనతో సంబంధాలను బలోపేతం చేసుకొంది. భారత్ మాత్రం కొంత వెనకబడిందనే విమర్శలు వచ్చాయి. ఇక పాక్ నాయకత్వం ట్రంప్ మాజీ బాడీగార్డ్ కీత్ షల్లర్ నిర్వహిస్తున్న లాబీయింగ్ సంస్థను నియమించుకొంది. మరోవైపు భారత్ ఇప్పటికే ట్రంప్ మాజీ సహాయకుడు జేసన్ మిల్లర్‌కు చెందిన ఎస్‌హెచ్‌డబ్ల్యూ పార్టనర్స్ ఎల్‌ఎల్‌సీని నియమించుకొని నెలకు 1.50లక్షల డాలర్లు చెల్లిస్తున్నాం. అమెరికాలో కీలకమైన ఒప్పందాలు, ఇతర పనులను పూర్తిచేసుకోవడానికి లాబీయింగ్ సంస్థలను నియమించుకోవడం కొత్తమీ కాదు. చాలా దేశాలు వీటితో కలిసి పనిచేస్తుంటాయి.

### రష్యాను అదుపు చేయడానికే భారత్‌పై చర్యలు..

రష్యా దూకుడును అదుపు చేయడానికి ట్రంప్ సర్కారు చాలా చర్యలు తీసుకొందని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. దీనిలోభాగంగానే భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించినట్లు పేర్కొన్నారు. ఆయన ఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.

## భారీ వరదలు.. పాక్‌ను అలర్ట్ చేసిన భారత్..

**ఢిల్లీ:** భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. వరదలపై దాయాదిని న్యూఢిల్లీ అలర్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని మీడియా కథనాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం వెల్లడించింది. ఇరు దేశాల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిచిపోయినప్పటికీ.. వరదలపై పాక్ ను భారత్ అప్రమత్తం చేసి మానవత్వాన్ని చాటుకుంది. భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని తావి నది ఉప్పొంగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే జరిగితే పాకిస్థాన్‌లో వరదలు సంభవించే ముప్పు ఉంది. దీంతో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ పాక్ అధికారులకు దీనిపై సమాచారం ఇచ్చినట్లు ఆ దేశంలోని జియో న్యూస్, ది న్యూస్ ఇంటర్నేష నల్ వంటి మీడియాల్లో కథనాలు వచ్చాయి. అంతకుముందు ఇలాంటి సమాచారాన్ని సింధూ నది జలాల ఒప్పంద కమిషన ర్ పంచుకునేవారు. ఇప్పుడు దౌత్య కార్యాలయం పాక్‌ను అప్ర మత్తం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. భారత్ అందించిన సమాచారంతో పాక్ యంత్రాంగం తమ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపాయి.

# ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే

- జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా?
- నైతికత గురించి నాకు చెప్పొద్దు..
- రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి
- 'రాజ్యాంగ సవరణ'పై విపక్షాలకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కౌంటర్

**న్యూఢిల్లీ :** ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా? అని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ప్రముఖ జాతీయ మీడియా సంస్థ 'ఏఎన్ఐ'కి అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా అంశం పైనా స్పందించారు. "విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదు" అని అమిత్ షా అన్నారు. "ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా



> ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. ఆయనకు కూడా ఇది వర్తిస్తుంది.

ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. ఆయనకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రధాని జైలుకెళ్తే ఆయనైనా రాజీనామా చేయాల్సిందే. ఎన్నికైన ప్రభుత్వం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా?" అని ప్రతిపక్షాలపై హెూంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

### నైతికత గురించి నాకు చెప్పొద్దు..

130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. "రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుంది" అని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు.

### ధన్‌ఖడ్ రాజీనామా.. ఎక్కువగా లాగొద్దు

ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. "ధన్‌ఖడ్‌జీ రాజ్యాంగ పదవిలో కొనసాగారు. ఆయన పదవీకాలంలో ఎన్నో మంచి పనులు చేశారు. వ్యక్తిగత అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు రాజీనామా చేశారు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదు" అని అమిత్ షా స్పష్టం చేశారు. త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నిక గురించి ప్రస్తావిస్తూ.. "రాష్ట్రపతిని తూర్పు భారతం నుంచి ఎన్నుకున్నాం. ఇప్పుడు ఉపరాష్ట్రపతి దక్షిణాది నుంచి ఉండాలని అనుకున్నాం. దీనికి, తమిళనాడు ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు.



## మట్టి వినాయకులనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్**

- పర్వతాపూర్ పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో మట్టి విగ్రహాల పంపిణీ
- కాలనీల ప్రజలందరూ మట్టి విగ్రహాలని పూజించండి



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్ :** పర్యావరణానికి హాని చేయని మట్టితో చేసిన గణపతి విగ్రహాలను పూజించాలని పీర్జాదిగూడ నగర 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం నగర పరిధిలోని పర్వతాపూర్ పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో కమిషన ర్ త్రిలేశ్వర రావు, ప్రత్యేక అధికారి సత్యనారాయణ సూచనల మేరకు మట్టితో చేసిన గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాల ను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కృత్రిమ, రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి చెరువులలో, కాలువలలో నిమజ్జనం చేయడం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, తద్వా రా జలాల్లో నివసించే జీవరాసుల మనుగడ కష్టమవుతుందని తెలిపారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకూడదన్నారు. జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గించడం లేదా పూర్తిగా మానేయాలని సూచించారు.



## సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడిగె కృష్ణ గౌడ్**

- డివిజన్ పరిధిలోని రాంనగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను స్థానికులతో కలిసి పరిశీలించిన కృష్ణ గౌడ్



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అత్యంత మన్నికతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు వేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడిగె కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి ఐదవ డివిజన్ రాంనగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు సమకూర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, విద్యుత్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పూర్తిచేసేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనులను కూడా వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులతో సమావేశమై చర్చిస్తానని తెలిపారు. ఏది ఏమైనా ప్రజల సహకారం మమకారం ఉన్నంతవరకు ప్రజాసేవలోనే తరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం అంజి రెడ్డి, గున్నాల అశోక్ రెడ్డి, జి రమేష్, కుమార్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కాలనీవాసులు, బిఎస్ కేజీ యువసేన తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో అమర్ మోటార్స్ ప్రారంభం

- ప్రారంభించిన మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పలువురు నాయకులు
- అమర్ మోటార్స్ లో సేల్స్, సర్వీస్ సెంటర్ ను అందుబాటులోకి తెచ్చిన యజమాన్యం






**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** కస్టమర్ల నమ్మకాన్ని కోల్పోకుండా వాహన రంగంలో అభివృద్ధి సాధించాలని, వ్యాపార రంగం విస్తృతంగా వ్యాపించి అనేకమైన బ్రాంచీలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం పీర్జాదిగూడలో ఏర్పాటుచేసిన అమర్ మోటార్స్ సేల్స్ సర్వీస్ సెంటర్ ను నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీర్జాదిగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు వాహనాల విక్రయం, మరమ్మత్తులు, సేవలు ఒకే దగ్గర లభించటం సంతోషకరమని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలిగే విధంగా సెంటర్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అమర్ మోటర్స్ యాజమాన్యం మాట్లాడుతూ... వినియోగదారులకు అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన సర్వీసులు అందించడమే తమ లక్ష్యమని, స్థానిక కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పోచారం మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, చెరుకు పెంటయ్య, జావీద్ ఖాన్, ప్రభు, జిలాని పాషా, యాసారం శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్, శంకర్ రావు, అమర్ పటేల్, మధు, కొల్తూరి మనోహర్, కిరణ్ నాయక్, రాజశేఖర్రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొని యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఐటీ షేర్ల అండ.. లాభాలతో ముగిసిన మార్కెట్లు



**ముంబయి:** అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో దేశీయ మార్కెట్లు సోమవారం రాణించాయి. ఐటీ షేర్లలో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25వేల మార్క్‌కు మరింత చేరువైంది. ఈ ఉదయం 81,501 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాస్త ఒడుదొడుకులకు లోనైంది. కానీ, దిగ్గజ రంగాల షేర్లలో కొనుగోళ్ల అండతో పుంజుకున్న సూచీ.. ఒక దశలో 81,799 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో మళ్లీ ఒత్తిడికి గురైనప్పటికీ.. లాభాలను నిలబెట్టుకోగలిగింది. నేటి మార్కెట్ సెషన్‌లో సెన్సెక్స్ 329.05 పాయింట్ల లాభంతో 81,635.91 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 24,894-25,021 మధ్య కదలాడింది. చివరకు 97.65 పాయింట్లు పెరిగి 24,967.75 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 6 పైసలు తగ్గి 87.58 వద్ద స్థిరపడింది. సెప్టెంబరులో అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో ఐటీ రంగ సూచీ 2.3శాతం మేర రాణించింది. రియాల్టీ 0.7శాతం, లోహ రంగ సూచీ 0.6శాతం మేర పెరిగాయి. నిఫ్టీలో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, హిందాల్కో ఇండస్ట్రీస్ షేర్లు లాభపడ్డాయి. అపోలో హాస్పిటల్స్, నెస్లే ఇండియా, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎస్‌బీఐ లైఫ్ షేర్లు నష్టపోయాయి.







## ఫ్లిప్‌కార్ట్‌లో కొత్తగా 2.2 లక్షల తాత్కాలిక ఉద్యోగాలు

**దిల్లీ:** పండుగ సీజన్ దృష్ట్యా ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ పెద్ద ఎత్తున తాత్కాలిక నియామకాలను చేపట్టింది. బిగ్ బిలియన్ డేస్ సమయంలో కస్టమర్ల తాకిడిని తట్టుకోవడానికి ఈ నిర్ణయం తీసుకుంది. సప్లయ్ చైన్, లాజిస్టిక్స్, లాస్ట్ మైల్ డెలివరీ రంగాల్లో 2,20,000కు పైగా తాత్కాలిక ఉద్యోగావకాశాలు కల్పించినట్లు ప్రకటించింది. లాజిస్టిక్ నెట్‌వర్క్‌లో టైర్-2, టైర్-3 నగరాల్లో 650 కొత్త ఫెస్టివ్-ఓన్లీ డెలివరీ హబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. బిగ్ బిలియన్ డేస్ 28 రాష్ట్రాల్లో మౌలికవసతులు, టెక్నాలజీ డిప్లాయ్‌మెంట్‌తో పాటు ఉద్యోగాల సృష్టిపై దృష్టి పెట్టినట్టు ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. ఈ సీజనల్ ఉద్యోగాలు వేర్‌హౌసింగ్, డెలివరీ, టీమ్ లీడ్స్, కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ విభాగాల్లో ఉంటాయి. పికర్స్, ప్యాకర్స్, సార్టర్స్, డెలివరీ ఎగ్జిక్యూటివ్‌లు రోల్స్ ఉంటాయి. ఆధారిత టూల్స్‌తో మా సప్లయ్ చైన్ వేగవంతంగా, భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా సిద్ధమవుతోంది" అని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. గతంతో పోలిస్తే ఈ సీజన్ ఉద్యోగాల్లో మహిళా నియామకాలు 10 శాతం పెరిగాయి. వికలాంగులకూ ప్రత్యేకంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. ఇక అమెజాన్ ఇండియా ఈ నెల ప్రారంభంలోనే ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్ట్ సెంటర్లు, లాస్ట్ మైల్ డెలివరీ స్టేషన్లలో 1.5 లక్షలకు పైగా తాత్కాలిక ఉద్యోగాలు కల్పించిన విషయం తెలిసిందే.



## జకోవిచ్, సబలెంకా శుభారంభం

- పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో జకోవిచ్ విన్
- సబలెంకా చేతిలో రెబెకా మసారోవాను చిత్తు
- రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన అరెనా సబలెంకా
- తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన మెద్వెదేవ్
- బెంజమిన్ బోంజి చేతిలో ఘోర పరాజయం

ప్రతిష్టాత్మక గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో స్టార్ ప్లేయర్స్ నొవాక్ జకోవిచ్, అరెనా సబలెంకా, ఎమ్మా రాడుకా శుభారంభం చేశారు. 13వ సీడ్ డేనియల్ మెద్వెదేవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఈ రష్యా ఆటగాడు ఇంటిదారి పట్టాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 7-6(7/3), 6-2 తేడాతో విజయం సాధించారు. రెండో సెట్‌లో జకోవిచ్ కాస్త తడబడినప్పటికీ.. తన అనుభవాన్ని ఉపయోగించి గట్టెక్కాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో జకోవిచ్.. అమెరికా ప్లేయర్ జాకరీ స్వజ్డాతో తలపడనున్నాడు. మాజీ ఛాంపియన్ రష్యా టెన్నిస్ స్టార్ డానిల్ మెద్వెదెవ్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఫ్రెంచ్ ఆటగాడు బెంజమిన్ బోంజి చేతిలో 6-4, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఇతర పురుషుల సింగిల్స్ విభాగంలో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) గెలుపు బోణీ కొట్టాడు. ఇతర పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో షెల్టన్ 6-3, 6-2, 6-4 తేడాతో ఇగ్నాసియో బుసె(పెరూ)ను ఓడించాడు. 16వ సీడ్ జాకుబ్ మెన్‌సిక్(చెక్ రిపబ్లిక్)7-6/(7/5), 6-3, 6-4తో నికోలస్ జారీ(చిలీ)పై, 18వ సీడ్ దేవిడోవిచ్ ఫొకినా(స్పెయిన్) 6-1, 6-1, 6-2తో అలెగ్జాండర్ షెవ్‌చెంకో(కజకిస్థాన్)పై నెగ్గి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అరెనా సబలెంకా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన తొలి రౌండ్‌లో సబలెంకా 7-5, 6-1 తేడాతో స్విస్ టెన్నిస్ స్టార్ రెబెకా మసారోవాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో రష్యాకు చెందిన పోలినాకు డెర్మెటోవాపై విజయం సాధించారు. 2021 యూఎస్ ఓపెన్ విజేత ఎమ్మా రాడుకా 6-1, 6-2తో ఇనా షిబహారా(జపాన్)పై గెలుపొందింది. 62 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రాడుకా రెండు ఏస్‌లు సంధించింది. మరోవైపు షిబహారా ఐదు డబుల్ ఫాల్ట్‌లతో పాటు 36 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది.

## కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్

### బంగారు పతకం కైవసం చేసుకున్న మీరాబాయి చాను



టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత మీరాబాయి చాను.. అహ్మదాబాద్ వేదిక గా జరుగుతున్న కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపి యన్ షిప్స్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుం ది. ఇందులో భాగంగా ఆమె సోమవారం మొత్తం 193 కిలోల బరువును (84 కిలోలు ం 109 కిలోలు) ఎత్తింది. టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను బద్దలు కొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. 84 కిలోల తన ప్రారంభ స్నాచ్ ప్రయత్నంలో, మీరాబాయి తన కుడి మోకాలిలో కాస్త అసౌకర్యానికి గురైనట్లుగా కనిపించింది. ఆమె తన రెండో ప్రయత్నంలో దీన్ని క్లియర్ చేసింది. కానీ ఆమె 89 కిలోల మూడో ప్రయత్నంలో విఫలమైంది. తదుపరి ప్రయత్నంలో, ఆమె.. క్లీన్ అండ్ జెర్క్‌లో 105 కిలోల బరువును ఎత్తింది. దాన్ని 109 కిలోలకు పెంచింది. అయితే, ఆమె 113 కిలోల చివరి ప్రయత్నాన్ని పూర్తి చేయలేకపోయింది. మలేషియాకు చెందిన ఐరీన్ హెన్రీ 161 కిలోలు (73 కిలోలు ం 88 కిలోలు) ఎత్తి రజతం గెలుచుకోగా, వేల్స్‌కు చెందిన నికోల్ రాబర్ట్స్ 150 కిలోలు ఎత్తి (70 కిలోలు ం 80 కిలోలు) కాంస్యం గెలుచుకుంది. 31 ఏళ్ల వయసున్న మీరాబాయి పారిస్ ఒలింపిక్స్ ప్రదర్శన తర్వాత 49 కిలోల విభాగం నుంచి దిగువకు వచ్చింది. అయితే ఈ విభాగం ఇకపై ఒలింపిక్స్‌లో కనిపించదు. ఆమె గత ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఆమె పోటీపడటం ఇదే తొలిసారి. 48 కిలోల విభాగంలో ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్, రెండు కామన్వెల్త్ గేమ్స్ పతకాలు గెలుచుకుంది. కానీ ఆమె 2018 నుంచి ఈ విభాగంలో పోటీ పడలేదు.

# డ్రీమ్ 11తో బీసీసీఐ ఒప్పందం రద్దు

### చేజారిన రూ.358 కోట్ల విలువైన ఒప్పందం




భారత క్రికెట్ జట్టుకు ప్రధాన స్పాన్సర్‌గా ఉన్న ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్ 11తో బీసీసీఐ సంబంధాలు తెంచుకుంది. తాజాగా పార్లమెంట్‌లో ఆమోదం పొందిన "ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్ - 2025" నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా అధికారికంగా ప్రకటించారు. "భవిష్యత్తులోనూ ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు చేయమని బీసీసీఐ ఖరారు చేసింది" అని ఆయన స్పష్టం చేశారు. బైజూస్ స్థానంలో 2023లో డ్రీమ్ 11 టీమ్ ఇండియాకు ప్రధాన స్పాన్సర్‌గా ముందుకొచ్చింది. రూ.358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందం బీసీసీఐతో కుదుర్చుకుంది. అయితే కొత్త చట్టం నేపథ్యంలో మధ్యలోనే డ్రీమ్ 11 వెనక్కి తగ్గింది. ఒప్పంద నిబంధనల ప్రకారం చట్టపరమైన కారణాలతో రద్దు చేసుకుంటే జరిమానా విధించరాదన్న షరతు ఉండటంతో బీసీసీఐ ఎలాంటి పెనాల్టీ విధించలేదు. రాబోయే సెప్టెంబర్ 9న యూఏఈలో ప్రారంభమయ్యే ఆసియా కప్ ముందు టీమ్ ఇండియాకు కొత్త ప్రధాన స్పాన్సర్ అవసరమైంది. ఇందుకోసం త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా డ్రీమ్ 11 ప్రస్తుతం పలు ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. అయితే కొత్త చట్టం కారణంగా ఆ ఒప్పందాలు కూడా రద్దు కానున్నాయనే చర్చ జరుగుతోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత శుక్రవారం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లు ద్వారా ఆన్‌లైన్ మనీ గేమ్స్ పూర్తిగా నిషేధం కానున్నాయి. నైపుణ్యం, అదృష్టం లేదా రెండింటిపైన ఆధారపడి ఉన్నా డబ్బుతో జరిగే గేమ్స్ నిషేధం కిందకే వస్తాయి. ఈ చట్టంతోపాటు ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, ఆర్థిక లావాదేవీలకు కూడా నిషేధం విధించబడింది. ప్రభుత్వం లక్ష్యం ఈ-స్పోర్ట్స్‌ను ప్రోత్సహిం చడం. ఇంతకుముందు చట్టబద్ధ గుర్తింపు లేని ఈ రంగానికి ఇప్పుడు అధికారిక మద్దతు లభించనుంది. యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ-స్పోర్ట్స్ పోటీలకు సహకారం అందించనుంది. అదనంగా, ఆన్‌లైన్ సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించనుంది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ కారణంగా వ్యసనాలు, ఆర్థిక నష్టాలు, ఆత్మహత్యలు వంటి తీవ్రమైన పరిణామాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుతో ఆ సమస్యలు నివారించవచ్చని నమ్ముతోంది. మొత్తం మీద ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో డ్రీమ్ 11-బీసీసీఐ ఒప్పందం రద్దు కాగా భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టుకు కొత్త ప్రధాన స్పాన్సర్‌గా ఎవరు ముందుకు వస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, టీమ్‌ఇండి యాకు టైటిల్ స్పాన్షర్‌గా వ్యవహరించబోమని డ్రీమ్ ఎలవన్ బీసీసీఐకు సమాచారం పంపినట్లు తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌ను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రమోష న్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ చట్టం-2025ను తీసుకురావడంతో డ్రీమ్ ఎలవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్రీమ్ ఎలవన్ భారత్‌లో తన కార్యకలా పాలను నిలిపివేసింది. 2023-26 మధ్య టీమిండియా ఆడే మ్యాచ్‌లకు టైటిల్ స్పాన్షర్‌గా వ్యవహరించేందుకు డ్రీమ్ ఎలవన్ బీసీసీఐతో 358 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం నుంచి మధ్యలోనే వైదొలిగినా డ్రీమ్ ఎలవన్, బీసీసీఐకి భారీ పెనాల్టీ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌పై కేంద్ర ప్రభుత్వం నియంత్రణ విధిస్తే మధ్యలోనే తప్పుకునేలా ఒప్పందంలోని నిబంధనలు ఉండటమే అందుకు కారణం. ఐపీఎల్‌లో ఫాంటసీ పార్టనర్‌గా ఉన్న మై 11 సర్కిల్ కూడా తప్పుకునే అవకాశం ఉంది. ఏటా ఆ సంస్థ బీసీసీఐకి 125 కోట్లు చెలిస్తోంది.

## వాళ్లు ఆడితే చూడాలని ఉంది : వసీమ్ అక్రమ్



ప్రతిష్ఠాత్మకమైన ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 19న 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. టీమ్‌ఇండియా తన మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. సెప్టెంబర్ 14న భారతజట్టు, పాకిస్థాన్‌తో తలపడనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ మ్యాచ్ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్ మాత్రం.. ఇండియా, పాక్ టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే చూడాలని ఉందని అంటున్నాడు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత.. భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అలాగే 2013 నుంచి కూడా ఈ ఇరు దేశాలు ద్వైపాక్షిక సిరీస్‌ల్లో తలపడటం లేదు. కేవలం వరల్డ్ కప్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌లాంటి టోర్నమెంట్లలో తటస్థ వేదికలపై మాత్రమే ఈ ఇరుజట్లు ఒకదానితో మరోటి తలపడుతున్నాయి. 'ఆసియా కప్.. ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్‌కు పండుగ లాంటిది. టీమ్‌ఇండియా, పాకిస్థాన్ టెస్ట్ సిరీస్ ఆడితే నాకు చూడాలని ఉంది. ఇది జరగడానికి చాలా సమయం పట్టొచ్చు. కానీ ఇరు దేశాల అభిమానులకు చారిత్రక విశేషంగా మారుతుంది. ప్రస్తుతం టీమ్ ఇండియా అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఆసియా కప్‌లో వాళ్లు ఫేవరేట్స్‌గా బరిలోకి దిగుతారు. ఒత్తిడిని అధిగమిస్తే ఆ జట్టు కచ్చితంగా విజయం సాధిస్తుంది' అని వసీమ్ అక్రమ్ ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. అలాగే ఆసియా కప్‌లో భాగంగా భారత్, పాకిస్థాన్ తలపడే మ్యాచ్‌ల గురించి కూడా అతడు మాట్లాడాడు. 'ఈ మ్యాచ్‌లు కూడా ఇతర భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌ల్లానే కచ్చితంగా వినోదాత్మకంగా ఉంటాయని నేను భావిస్తున్నాను. కానీ ఆటగాళ్లు, అభిమానులు క్రమశిక్షణతో ఉంటారని, హద్దులు దాటరని.. ఆశిస్తున్నా' అని వసీమ్ అక్రమ్ పేర్కొన్నాడు.

## రెనో నుంచి కైగర్ ఫేస్‌లిఫ్ట్.. ధర రూ.6.29 లక్షల నుంచి ప్రారంభం



ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనో తన కైగర్ శ్రేణిలో కొత్త కారును విడుదల చేసింది. రెనో కైగర్ ఫేస్‌లిఫ్ట్ పేరిట దీన్ని లాంచ్ చేసింది. దీని ధరలు రూ.6.29 లక్షల నుంచి రూ.9.99 లక్షల వరకు ఉన్నాయి. ట్రైబర్ ఫేస్‌లిఫ్ట్ తర్వాత విడుదలైన ఈ కైగర్‌ను ఫీచర్ అప్‌డేట్స్, ఇంటీరియర్‌లో కొత్త హంగులతో తీసుకొచ్చారు. దీనిలో 16 అంగుళాల కొత్త అల్లాయ్ వీల్స్ ఇచ్చారు. గ్రీన్ పెయింట్ స్కీమ్‌ను అందించారు. గత వెర్షన్‌లతో పోలిస్తే దీని ఇంటీరియర్‌లో బ్లాక్, గ్రే డ్యుయల్ టోన్ డాష్‌బోర్డ్ కొత్త లుక్ ఇస్తోంది. 6 ఎయిర్‌బ్యాగ్‌లు, 8 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇచ్చారు. హెడ్‌ల్యాంప్ హౌసింగ్, ఫాగ్‌ల్యాంప్‌లు, 360 డిగ్రీల కెమెరా వంటి సేఫ్టీ ఫీచర్లతో తీసుకొచ్చింది. సరికొత్త లుక్‌తో ఆకర్షించేందుకు బంపర్‌ను నూతనంగా తీర్చిదిద్దారు. ఇంజిన్ పరంగా కొత్త కైగర్‌లో రెండు ఆప్షన్లు అందిస్తున్నారు. 72 హెచ్‌పీ సామర్థ్యం గల 1 లీటర్ నేచురల్ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఒకటయితే 100 హెచ్‌పీ శక్తిని ఇచ్చే 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ మరొకటి.



## ట్రంప్ 50శాతం టారిఫ్‌లకు ఒక రోజు ముందు.. పీఎంఓలో కీలక భేటీ

**దిల్లీ:** రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం టారిఫ్‌లు అమల్లోకి రానున్నాయి. దీనికి ఒకరోజు ముందు ఆగస్టు 26న (మంగళవారం) ప్రధానమంత్రి కార్యాలయంలో అత్యున్నత స్థాయి సమావేశం జరగనుంది. టారిఫ్‌ల వల్ల భారత ఎగుమతులపై పడే ప్రభావం గురించి ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీకి ప్రధాన కార్యదర్శి ఈ సమావేశానికి నేతృత్వం వహించనున్నారు. గతంలో విధించిన 25 శాతం టారిఫ్‌లు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రాగా.. అదనంగా విధించిన 25శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అత్యున్నత స్థాయి భేటీకి సిద్ధమైంది. ఇప్పటికే వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ.. దేశీయ ఎగుమతిదారులు, ఎగుమతి సమాఖ్య మండలి సభ్యులతో చర్చలు జరుపుతోంది. టారిఫ్‌ల ప్రభావం తీవ్రంగా ఉండే కొన్ని రంగాలకు మద్దతిచ్చేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్రం భావిస్తోంది. మరోవైపు, సుంకాల ప్రభావాన్ని తట్టుకునేలా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్‌ను అందుబాటులోకి తేవాలని ఎగుమతిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై మంగళవారం నాటి సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.



## 'సోషల్ మీడియా వ్యసనపరులు కావలెను'

### ముంబయి సీఈవో షాకింగ్ ప్రకటన

ఒక కంపెనీ సీఈఓ ఇచ్చిన జాబ్ ఆఫర్ చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపేవారికి ఉద్యోగం ఇస్తామని తన ప్రకటనలో పేర్కొన్నారు. ముంబయిలోని మాంక్ ఎంటర్‌టైన్‌మెంట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు విరాజ్‌సేథ్ ఈ జాబ్ ఆఫర్ చేశారు. "మాంక్-ఇలో పనిచేసేందుకు డూమ్ స్క్రోలర్స్ కావాలి. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ తాజా విషయాలపై అవగాహన కలిగిఉండాలి. ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునే వారు కనీసం ఆరు గంటలు ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్‌ను స్క్రోల్ చేయాలి. కంటెంట్ క్రియేటర్ కల్చర్‌లో నిమగ్నమై ఉండాలి. కంటెంట్ క్రియేటర్ల గురించి తెలిసిఉండాలి" అని చేయాల్సిన పని గురించి విరాజ్ లింక్డిన్, ఇన్‌స్టాగ్రాం స్టోరీస్‌లో పోస్టు పెట్టారు. అలాగే హిందీ, ఇంగ్లిష్‌లో నైపుణ్యం ఉండాలని, ఎక్సెల్ వాడకం తెలిసి ఉండాలని రాసుకొచ్చారు. ఇది ఫుల్‌టైం ఉద్యోగమని చెప్పారు. జీతం వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఈ ఉద్యోగ ప్రకటనపై నెట్టింట్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. "నేను 19 గంటలు ఆన్‌లైన్‌లో ఉంటాను. అయితే నేను ఓవర్ క్వాలిఫైడా..?" అని ఫన్నీగా కామెంట్ పెట్టారు. "కాలం మారింది. సోషల్ మీడియా అధికంగా వాడటం గతంలో ప్రమాదకరం అనేవారు. ఇప్పుడు ఫుల్ టైమ్ జాబ్ లభిస్తోంది" అని ఇంకొకరు పోస్ట్ చేశారు. "ఎక్కువ టైం స్క్రీన్ చూస్తే.. ఇప్పుడు జీతం లభించనుంది" అంటూ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కువ సమయంలో ఫోన్ స్క్రీన్ స్క్రోల్ చేస్తూ గడిపేవారిని డూమ్ స్క్రోలర్ అని అంటారు. ముఖ్యంగా వారు స్క్రోల్ చేసే వాటిలో ప్రతికూల, ఆందోళన కలిగించే స్టోరీస్ ఉంటాయి. తర్వాత కాలంలో ఆ పదానికి అర్థం మారింది. ఎక్కువ సమయం స్క్రీన్ చూసేవారిని ఎవరినైనా డూమ్ స్క్రోలర్‌గా పిలుస్తున్నారు. ఇక, డిజిటల్ మీడియా ఏజెన్సీ మాంక్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుల్లో రణవీర్ అల్హాబాదియా కూడా ఉన్నారు. అతడు కొన్ని నెలల క్రితం వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించి వివాదాల్లో చిక్కుకున్నారు.



# చవితి రోజు ఓజి సువ్విసువ్వి విడుదల



కథానాయకుడు పవన్ కల్యాణ్ ఓజీతో థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన.. ప్రియాంక అరుల్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని సుజీత్ తెరకెక్కించారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 27న వినాయక చవితి సందర్భంగా దీంట్లోని 'సువ్వి సువ్వి' అనే గీతాన్ని విడుదల చేయనున్నారు. అందులో పవన్, ప్రియాంక జంటగా నీటిలో దీపాల్ని వదులుతూ కనిపించారు. ఇది ముంబయి నేపథ్యంగా సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా కథతో రూపొందింది. పవన్ ఇందులో ఓజాస్ గంభీర అనే శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతమంది స్తున్నారు. అభిమానులు త్వరలో రాబోయే క్షఏ సినిమా కోసం భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్షఏ కు సంబంధించిన ప్రమోషనల్ మెటీరియల్, పోస్టర్లు, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీవల విడుదలైన మొదటి పాట సెన్సేషన్ క్రియేట్ చేయగా. ఈ పాటకు సంబంధించిన పోస్టర్‌లో పవన్ కళ్యాణ్, హీరోయిన్ ప్రియాంక రొమాంటిక్ స్టిల్‌లో కనిపించారు. దీపాల కాంతుల్లో ఇద్దరూ ప్రకాశిస్తున్నారు. ఇక ఆ పోస్టర్‌లో పవన్ కల్యాణ్ కుడి చేతిపై జపాన్ భాషలో మూడు పదాలు టాటూ రూపంలో ఉన్నాయి. వాటి అర్థం ఎంటా అని అభిమానులు తల కొట్టుకుంటున్నారు. అయితే సమాచారం ప్రకారం.. మొదటి అక్షరం: ప్రామిస్, రెండో అక్షరం: బలం , మూడో అక్షరం: ఫైర్ దీని అర్థం అంట. ఈ వార్త వైరల్ అవుతుంది. ఈ పవర్‌ఫుల్ వర్డ్స్.. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ క్యారెక్టర్‌కు ప్రత్యేకత, సెన్సేషన్‌ను ఇస్తున్నాయి.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్య



భారతీయ సినిమా రంగంలో 50ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్ర కథానాయకుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. లండన్‌కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయనకి చోటు దక్కింది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడు ఆయనే. ఈ ఘనతని పురస్కరించుకుని ఈ నెల 30న హైదరాబాద్‌లో బాలకృష్ణను సత్కరించనుంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో సంతోశ్ శుక్లా స్పందిస్తూ... నటుడిగా బాలకృష్ణ ఘనమైన వారసత్వాన్ని, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు. బాలకృష్ణ గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. అరుదైన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని బాలకృష్ణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో పాటు పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలకుగానూ భారత ప్రభుత్వం కొన్ని నెలల కిందే పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలకృష్ణ అఖండ 2 చిత్రంలో నటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కల్యాణ్ సైతం సోషల్ మీడియా ద్వారా బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సినిమాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా.. ఆయన తన పోస్టులో బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించిన ప్రముఖ నటులు, హిందూపురం ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

## పరదాలో తప్పులు వెదకడం సరికాదు : అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం పరదా దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో పరదా నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. పరదాని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెంటెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. పరదా విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కంటెంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట సినిమా రాలేదని అనుకుంటున్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.





# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిస్

కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి. టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యా యని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# 27 నుంచి ఓటీటీలోకి విజయ్ 'కింగ్డమ్'..

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'కింగ్డమ్' సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 27 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. సదరు సంస్థ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ సినిమా జులై 31న థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన ఈ చిత్రంలో విజయ్‌కు అన్నయ్యగా సత్యదేవ్ ఆకట్టుకున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. 'కింగ్డమ్' కథ ఇదీ.. సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే సూరి కొందరు ఆఫీసర్లతో గొడవపడతాడు. ఆ సంగతి పై అధికారులకు తెలుస్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి.. పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన దివిలోకి సూరి ఎలా వెళ్లాడు? శివ ఆ దివికి వెళ్లడానికి కారణమేంటి? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70 ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా? అన్నది కీలకం.



## నటించడం నాకు చాలా ప్రత్యేకమైన సవాలు : రెజీనా

టాలీవుడ్ హీరోయిన్ రెజీనా వెరైటీ రోల్స్ చేసి ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. తెలుగు, తమిళ, హిందీ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. సైకలాజికల్ థ్రిల్లర్స్, హారర్, కామెడీ నేపథ్యంలో పలు మూవీస్ చేసి ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం 'ది వైవ్స్' సినిమాతో రాబోతుంది. మధుర్ భండార్కర్ దర్శకత్వంలో రాబోతున్న ఈ మిస్టరీ థ్రిల్లర్‌లో బాలీవుడ్ బ్యూటీ మౌనిరాయ్, సౌరభ్ సచ్‌దేవా, సోనాలి కులకర్ణి కీలక పాత్రలో కనిపించనున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, రెజినా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా 'ది వేవ్స్' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇస్తూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. "ఈ చిత్రంలో పనిచేయడం ఒక అద్భుతమైన అనుభవం. మేము మొదటి షెడ్యూల్‌ను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేశాం. దర్శకుడు ఈ కథను ఎన్నో అద్భుతమైన పాత్రలతో తీర్చిదిద్దుతున్నారు. దీంతో పాటు నేను చెన్నైలో 'మూకుతి అమ్మాన్-2' షూటింగ్ కూడా కొనసాగిస్తున్నాను. రెండు నగరాల సినీ పరిశ్రమల మధ్య ప్రయాణిస్తూ నటించడం నాకు చాలా ప్రత్యేకమైన సవాలుగా అనిపిస్తుంది. అయినప్పటికీ ఇది నన్ను స్ఫూర్తిగా, శక్తిమంతంగా చేస్తోంది" అని రాసుకొచ్చింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com